అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయండి

జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తికి వినతిపత్రం అందజేస్తున్న బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ లచ్చిరెడ్డి

వనస్థలిపురం, డిసెంబర్ 28 : శివారు కాలనీల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని బీఎన్‌రెడ్డినగర్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి కోరారు. ఈ మేరకు శనివారం జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తిని కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ బీఎన్‌రెడ్డిన గర్ డివిజన్ నగర శివారులో ఉన్నం దున అనేక కొత్త కాలనీలు ఏర్పడ్డాయ న్నారు. ఆయా కాలనీల్లో మౌలిక సదు పాయాల కల్పనకు కావాల్సిన నిధు లను మంజూరు చేసేలా చర్యలు తీసు కోవాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే చాలా పనులకు ప్రతిపాదనలు పంపి నట్లు తెలిపారు.

అభివృద్ధి పనులను నాణ్యతతో పూర్తిచేయాలి

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించి పూర్తి చేయాలని బీఎన్‌రెడ్డినగర్ కార్పొ రేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. డివి జన్‌లో జరుగుతున్న అభివృద్ధి పను లను శనివారం ఆయన పరిశీలించి మాట్లాడారు. రూ.78లక్షలతో ఎన్జీ వోస్ కాలనీలో సీసీ రోడ్డు పనులను ఇటీవల ప్రారంభించామన్నారు. ఆయా పనులు పురోగతిలో ఉన్నాయ న్నారు. లోపాలు ఉంటే స్థానికులు తన దృష్టికి తీసుకురావాలన్నారు.

కంప్రెషర్ వాహనాలు చోరీ

ఘట్‌కేసర్,డిసెంబర్28: పోచారం పోలీస్‌స్టేషన్ పరిధిలోని అన్నోజిగూడ లక్ష్మీనర్సింహకాలనీ నుంచి శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కంప్రె షర్ వాహనాలను ఎత్తుకెళ్లారు. ఒక వాహనాన్ని ఇండ్లకు దూరంగా వది లేసి వెళ్ళగా మరో వాహనాన్ని వరం గల్ రోడ్డు పక్కన వదిలేసి వెళ్లిపో యారు. మరో రెండు వాహనాలను దొంగలు ఎత్తుకెళ్లారు.

తుక్కుగూడ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉద్రిక్తత

- అయ్యప్పమాల ధరించిన విద్యార్థిపై చేయిచేసుకున్నాడని పాఠశాల హెచ్ఎంపై దాడి
- ఆలస్యంగా వెలుగుచూసిన ఘటన
- అమానుషంగా దాడికి పాల్పడిన వారిని శిక్షించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకుల డిమాండ్
- పాఠశాల సందర్శన
- ఉన్నతాధికారులకు ఫిర్యాదు

తుక్కుగూడ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆందోళనకు దిగిన వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు

బడంగ్‌పేట, డిసెంబర్ 28 : తుక్కుగూడ జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉద్రిక్తత చోటుచేసు కుంది. అయ్యప్ప మాలధారుడైన విద్యార్థిని ప్రధానోపాధ్యాయుడు కొట్టాడని అయ్యప్ప మాలధారులు, కొందరు ప్రజాప్రతినిధులు ఆయనపై దాడి చేయడాన్ని ఉపాధ్యాయ సంఘాల నాయకులు తీవ్రంగా ఖండిస్తు న్నారు. ఈనెల 23న జరిగిన ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. 23న తుక్కుగూడ జడ్పీ ఉన్నత పాఠశాలలో అయ్యప్ప మాలలో ఉన్న తొమ్మిదో తరగతి విద్యార్థిపై హెడ్‌మాస్టర్ కె రాములు చేయిచే సుకున్నాడని బయటకు పొక్కింది. దాంతో ఆగ్రహించిన అయ్యప్ప మాలధారులు, ప్రజా ప్రతినిధులు పాఠశాలలోకి చొచ్చుకుని వచ్చి హెడ్‌మాస్టర్‌పై దాడికి పాల్పడినట్లు సోషల్ మీడియాలో వైరల్ అయింది. అంతేకాకుండా ప్రధానోపాధ్యాయుడితో విద్యార్థి కాళ్లు మొక్కించినట్లు సమాచారం. ఈ విషయమై శనివారం వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాఠశాలకు చేరుకొని సిబ్బందిని వివరాలడిగి తెలుసుకున్నారు. పాఠశాల ఆవరణలో ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లా డుతూ పాఠశాల హెచ్ఎం బట్టలు చించి దాడులు చేస్తారా? అంటూ మండిపడ్డారు. ఈ ఘటన ఉపాధ్యాయ లోకాన్ని కలచి వేసిం దన్నారు. హెడ్‌మాస్టర్‌తో విద్యార్థి కాళ్లు మొక్కించడం ఎంతవరకు సమంజసమ న్నారు. ప్రభుత్వం జోక్యం చేసుకొని బాధ్యు లపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్, రాచకొండ సీపీకి ఫిర్యాదు

ప్రధానోపాధ్యాయుడిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ గెజిటెడ్ ప్రధానో పాధ్యాయుల సంఘం అధ్యక్షుడు ఆర్ రాజ లింగంరెడ్డి అన్నారు. ఈ విషయంపై పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు తెలి పారు. అదేవిధంగా రాచకొండ సీపీకి డిప్యూటీ మేయర్ ఇబ్రాం శేఖర్,హైకోర్టు మాజీ ఏజీపీ మాచర్ల విష్ణు, తదితరులు శనివారం ఫిర్యాదు చేశారు. దళిత హెడ్‌మాస్టర్‌పై జరిగిన దాడిని పలువురు దళిత సంఘాల నాయకులు తీవ్రంగా ఖండించారు.

ఫ్యాషన్ టెక్నాలజీ పరీక్షా ఫలితాల రీవాల్యుయేషన్‌కు దరఖాస్తులు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 28: ఓయూ పరిధిలోని బ్యాచ్‌లర్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ పరీక్ష ఫలితాల రీవాల్యు యేషన్‌కు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలి పారు. ఈ కోర్సు సెమిస్టర్ మెయిన్, బ్యాక్ లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. విద్యార్థులు తమ మార్కు మెమోలను మూడు వారాల తరు వాత నుంచి సంబంధిత కళాశాలల్లో తీసు కోవాలని సూచించారు. ఈ ఫలితాలపై రీవాల్యుయేషన్‌కు దరఖాస్తు చేసుకోవాల నుకుంటే ఒక్కో పేపర్‌కు రూ.800 చొప్పున చెల్లించి ఈనెల 31వ తేదీలోగా టీఎస్ ఆన్‌లైన్ కేంద్రాల ద్వారా దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. రూ.200 అప రాధ రుసుముతో వచ్చే నెల 2వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. జవాబు పత్రాల నకలు పొందగోరువారు ఒక్కో పేప ర్‌కు రూ.1000 చొప్పున చెల్లించి ఈనెల 31లోగా తమ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

విద్యార్థులు స్టార్టప్ కంపెనీలు స్థాపించాలి

పట్టాలను ప్రదానం చేస్తున్న హైదరాబాద్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మేరీ జెస్సికా, సీఎంఆర్ కార్యదర్శి గోపాల్ రెడ్డి, ప్రిన్సిపాల్ దేవదాస్ తదితరులు

మేడ్చల్, డిసెంబరు 28 : విద్యార్థులు స్టార్టప్ కంపెనీలు స్థాపించే స్థాయికి ఎదగా లని హైదరాబాద్ యూనివర్సిటీ ప్రొఫెసర్ మేరీ జెస్సికా అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కండ్లకోయలోని సీఎంఆర్ ఎంబీఏ, ఎంటెక్ ఫార్మసీ, ఫార్మా డీ కళాశా లల స్నాతకోత్సవం శనివారం ఘనంగా జరి గింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి శ్రమించాలన్నారు. ఉన్నత విద్యను అభ్యసించి, ఉపాధి అవకా శాలను సృష్టించాలన్నారు. నూతన ఆలోచ నలు ముందుకు వస్తే స్టార్టప్ కంపెనీలు పెట్టు కునేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయ న్నారు. ఆ అవకాశాలను అందిపుచ్చుకోవాల న్నారు. సీఎంఆర్ విద్యా సంస్థల కార్యదర్శి చామకూర గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత పోటీ ప్రపంచంలో రాణించాలంటే నేరుగా పరిశ్రమలో పని చేసే పరిజ్ఞానాన్ని విద్యార్థి స్థాయిలో అర్జించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా తాము అన్ని అవకా శాలు కల్పిస్తున్నామని తెలిపారు. సాంకేతిక పరిజ్ఞానంలో విస్తృత స్థాయిలో మార్పులు వస్తున్న క్రమంలో ప్రతి రంగం సాంకేతిక పరి జ్ఞానంతో ప్రభావితం అవుతుందన్నారు. విద్యార్థులు భవిష్యత్ ఉన్నత శిఖరాలు అధి రోహించడంతో పాటు సమాజ హితం కోసం కొంత సమయం కేటాయించాలని సూచిం చారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యా ర్థులకు పట్టాలు, పతకాలను ప్రదానం చేశారు. కార్యక్రమంలో సీఎంఆర్ సీఈవో అభినవ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ దేవదాస్, కోఆర్డినే టర్ ప్రొఫెసర్ కోటేశ్వర్‌రావు, అధ్యాపకులు జగ్గారెడ్డి, రాజిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, రామా రావు, మధుసూదన్‌రావు, డీన్‌లు, హెచ్‌వో డీలు, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లి దండ్రులు పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీ, తాగునీటి సరఫరాపై సమీక్ష

కాప్రా, డిసెంబర్ 28: నాచారం డివిజ న్‌లో భూగర్భడ్రైనేజీ, తాగునీటి సరఫరా సమస్యల పరిష్కారం కోసం జలమండలి అధికారులు చర్యలు తీసుకొని సమస్యను పరిష్కరించాలని నాచారం డివిజన్ కార్పొరే టర్ శాంతిసాయిజెన్‌శేఖర్ సూచించారు. శని వారం జలమండలి అధికారులతో కార్పొరే టర్ సమావేశమై డివిజన్‌లో భూగర్భడ్రైనేజీ, తాగునీటిసరఫరా సమస్యలపై సమీక్షా సమా వేశం నిర్వహించారు. సమస్యలున్న ప్రాంతాల్లో కొత్తగా భూగర్భడ్రైనేజీ పైపులైన్ల ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని జలమండలి మేనేజర్ సిరాజ్‌ను కోరారు. నాలాల్లో పూడికతీసిన మట్టికుప్పలు తొలగించాలని మేనేజర్‌కు సూచించారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు సాయి జెన్‌శేఖర్, సీవరేజీ సూపర్‌వైజర్ రాకేష్ పాల్గొన్నారు.

ఎంబీఏ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెంబర్ 28: ఓయూ పరిధిలోని ఎంబీఏ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (సీబీసీఎస్), ఎంబీఏ (టెక్నాలజీ మేనేజ్‌మెం ట్–డే), ఎంబీఏ 'టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్) కోర్సుల మూడో సెమిస్టర్ రెగ్యులర్, ఎంబీఏ (ఈవినింగ్) ఐదో సెమి స్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును వచ్చే నెల 4వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించా లని చెప్పారు. రూ.300 అపరాధ రుసుము తో వచ్చే నెల 8 వరకు చెల్లించవచ్చన్నారు. ఈ పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించను న్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరా లను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. వివరా లకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్ష

మల్లాపూర్, డిసెంబర్ 28: మల్లాపూర్ డివిజన్ వార్డు కార్యాలయం లో శనివారం కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఇంజినీ రింగ్ అధికారులతో కలిసి డివిజన్ అభి వృద్ధి పనులపై సమీక్షా సమావేశం నిర్వ హించారు. డివిజన్ పరిధిలోని కేఎల్‌రెడ్డిన గర్, బ్రహ్మపురి కాలనీ, ఎస్వీనగర్, గోకు ల్‌నగర్ బాబానగర్, కాలనీల్లో సీసీ రోడ్డు పనులు, అలాగే వివిధ కాలనీల్లో సివరేజీ, అన్నపూర్ణకాలనీ, గ్రీన్‌హిల్స్‌కాలనీ, మల్లికా ర్జుననగర్, నెహ్రూనగర్ బ్లాక్ 1,2 లలో కమ్యూనిటీ హాల్ భవనం పనులకు టెండర్ పూర్తి చేయాలని కార్పొరేటర్ అధికారులను ఆదేశించారు. ఈఈ నాగేందర్, డీఈఈ రూప, ఏఈ ప్రవంతి పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

హయత్‌నగర్, డిసెంబర్ 28 : రాచకొండ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఏహెచ్ టీయూ ఆధ్వర్యంలో హయత్‌నగర్‌లోని జడ్పీ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థు లకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా రాచకొండ ఏహెచ్‌టీయూ ఎస్ఐ కె. రాములునాయక్, ఏఎస్ఐ అనురాధ మాట్లాడుతూ.. విద్యార్థులకు చట్టాలపై అవ గాహన ఉండాలన్నారు. విద్యార్థులకు చైల్డ్ లేబర్,మహిళల అక్రమ రవాణా, భారత నూతన చట్టాలను వివరించారు. మానవ అక్రమ రవాణాలో ప్రపంచంలోనే భారత్ మూడో స్థానంలో ఉందన్నారు. చైల్డ్ లేబర్, బాండెడ్ లేబర్, బాలికలు, మహిళలపై లైంగిక వేధింపులు, బాల్యవివాహాలు, లైంగిక దాడులు, బలవంతపు వ్యభిచారం, వేరే దేశా లకు విక్రయించడం, బెగ్గింగ్, యాంటీ ర్యాగింగ్, సైబర్ క్రైమ్స్, ప్రయాణంలో టీ సేఫ్ అప్లికేషన్, రోడ్డు భద్రతలో ట్రిపుల్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, హెల్మెంట్ లేకుండా డ్రైవింగ్, మైనర్ బైక్ రైడింగ్, ఈవ్ టీటీజింగ్‌పై, భారత కొత్త చట్టాలైన బీఎన్ ఎస్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థినులు, మహిళలు ఒంటరిగా ఆటోల్లో, బస్సుల్లో ప్రయాణిస్తున్నపుడు ఏదైనా అనుమానంగా అనిపిస్తే డయల్ 100ను సంప్రదించాలని సూచించారు. ఒకవేళ సైబర్ బెదిరింపులు, మోసాలకు గురయితే సైబర్ క్రైమ్స్ డయల్–1930 ఉమెన్ హెల్ప్ లైన్ –1091 181, చైల్డ్ హెల్ప్ లైన్–1098/112 నంబర్లకు ఫోన్ చేయాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యా ర్థులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో జ్ఞాన యజ్ఞ మహోత్సవాలు

మహా లింగార్చన రుద్రాక్ష అభిషేకం నిర్వహిస్తున్న వేదపండితులు

మన్సూరాబాద్, డిసెంబర్ 28: వైదిక విజ్ఞాన ట్రస్ట్ ఆధ్వర్యంలో నాగోల్ డివిజన్ పరిధి జనప్రియ ఎన్‌క్లేవ్ పార్కులో రుగ్వేద, యజుర్వేద, సామవేద హవన సహిత గజేం ద్రమోక్ష ప్రవచన పాంచాహ్నిక జ్ఞాన యజ్ఞ మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో జరుగుతు న్నాయి. శనివారం ఐదో రోజు మహా లింగా ర్చన, మహాశివుడికి రుద్రాక్షలతో అభిషేకం తదితర పూజలను నిర్వహించారు. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వ హించిన యజ్ఞ మహోత్సవాలకు భద్రాచల ఆస్థాన వేద పండితులు, ఉభయ వేదాంత విద్వాన్ శ్రీ గుదిమెళ్ల మురళీకృష్ణమాచా ర్యులు హాజరై ప్రవచన కార్యక్రమాన్ని నిర్వ హించారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబాలకు చేయూత

మన్సూరాబాద్, డిసెంబర్ 28: నిరుపేద కుటుంబాలకు చేయూతనిచ్చేందుకు కరోనా సమయంలో ప్రారంభించిన రైస్ ఏటీఎంను నేటికీ కొనసాగిస్తు న్నామని సామాజిక కార్యకర్త దోసపాటి రాము తెలిపారు. నాగోల్ డివిజన్ పరిధి రాక్‌హిల్స్‌కాలనీలోని రైస్ ఏటీఎం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్ర మంలో ఐదు నిరుపేద కుటుంబాలకు కుట్టు మిషన్లు, నాలుగు కుటుంబాలకు తోపుడు బండ్లు, ఒక కుటుంబానికి టీ స్టాల్ స్టాండ్‌ను అందజేశారు. మరికొందరికి నిత్యావసర సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా దోసపాటి రాము మాట్లాడుతూ ఇంటి పెద్దను కోల్పోయి ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుం బాలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. నాలుగేండ్లలో నాలుగు వేల కుటుంబాలకు చేయూతనివ్వడం ఎంతో సంతోషాన్నిస్తున్నదన్నారు. కార్యక్రమంలో సామాజిక కార్యకర్త యశస్విని జొన్నలగడ్డ, వలంటీర్లు రాఘవేంద్ర, సూర్య, రాఘవ తది తరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి రూ. 2.50 లక్షల విరాళం

తిమ్మాపూర్‌లో ఆలయ కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న దాత రామ్‌వంశీ

కందుకూరు, డిసెంబర్ 28 : పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి దాతలు సహక రించాలని మండల పరిధి లోని తిమ్మాపూర్ మాజీ ఉప సర్పంచ్ శ్రీరాములు, ముది రాజ్ సంఘం నాయకుడు వెంకటేశ్ కోరారు. గ్రామం లో నిర్మిస్తున్న పెద్దమ్మ తల్లి దేవాలయ నిర్మాణానికి దాత రామ్‌వంశీ, రూ. 2.50 లక్షల విరాళం అంద జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. దాతల సహకారంతో దేవాలయ నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. కార్యక్ర మంలో ముదిరాజ్ సంఘం నాయకులు యాదయ్య, మహేందర్,నారాయణ, మల్లేశ్, సురేశ్, మహేందర్, రాజు, రాజేందర్, శ్రీకాంత్, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

అగ్నిప్రమాదం..ఆస్తి నష్టం

కాప్రా, డిసెంబర్ 28: మూసి ఉన్న డెకరే షన్ షాపులో అగ్నిప్రమాదం జరిగిన ఘటన కుషాయిగూడ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరి గింది. పోలీసుల కథనం ప్రకారం..శ్రీనగర్ కాలనీ, కాప్రా చౌరస్తా సమీపంలోని జై మాతా డెకరేషన్ షాపులో ఎలక్ట్రికల్ షార్ట్ సర్క్యూట్‌తో శనివారం వేకువజామున మంటలు చెలరేగి అగ్ని ప్రమాదం సంభవిం చింది.స్థానికుల ఫిర్యాదుతో అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలానికి చేరుకుని మంట లను ఆర్పివేశారు. అప్పటికే దుకాణంలో సుమారు రూ.25 లక్షల విలువైన వస్తుసా మగ్రి పూర్తిగా కాలిపోయినట్లు షాపు యజ మాని మండల సుచిత్రకుమార్ కుషాయి గూడ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ వెంకన్న కేసు దర్యాప్తు చేస్తున్నారు.

బర్ల షెడ్డును తొలగించాలని టౌన్‌ప్లానింగ్ ఏసీపీకి వినతి



ఎల్బీనగర్ టౌన్‌ప్లానింగ్ ఏసీపీ ప్రతాప్‌కు వినతిపత్రం ఇస్తున్న మణిపురి కాలనీవాసులు

చంపాపేట, డిసెంబర్ 28 : లింగోజిగూడ డివిజన్ మణిపురి కాలనీలో జనావాసాల మధ్య ఓ వ్యక్తి కొంత స్థలాన్ని లీజుకు తీసు కుని బర్ల షెడ్డు నిర్మిసున్నాడని, వెంటనే తొల గించాలని ఆ కాలనీవాసులు శనివారం జీహె చ్ఎంసీ సర్కిల్–4 ఎల్బీనగర్ టౌన్‌ప్లానింగ్ ఏసీపీ ప్రతాప్‌కు వినతిపత్రం అందజేశారు. కాలనీలో ఇప్పటికే భూగర్భ డ్రైనేజీ సమస్య లతో ఇబ్బంది పడుతున్నామని, ఇది చాలద న్నట్లుగా కాలనీలో బర్ల షెడ్డు ఏర్పాటు చేస్తే సమస్య మరింత పెరుగుతుందని పేర్కొ న్నారు. దోమలు, ఈగలు వృద్ధి చెంది అనా రోగ్యం బారిన పడే అవకాశం ఉందని వివ రించారు. కాలనీలో అనుమతి లేకుండా నిర్మి స్తున్న బర్ల షెడ్డును తొలగించాలని కోరారు. ఈ విషయమై తాము గతంలో టౌన్‌ప్లానింగ్ అధికారులకు విన్నవించినప్పటికీ నోటీసులు అందించి చేతులు దులుపుకున్నారని, ఇప్ప టికైనా షెడ్డును తొలగించాలని వారు పేర్కొ న్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో కాలనీ వాసులు పెంటయ్య, ఆనంద్‌రాజ్, దుర్గమ్మ, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్, మధు తదితరులు పాల్గొన్నారు.

ల్యాబ్ టెక్నీషియన్ ఆత్మహత్య

సైదాబాద్, డిసెంబర్ 28 : దవాఖా నలో ల్యాబ్‌టెక్నీషియన్‌గా పనిచేస్తున్న ఓ యువకుడు తన గదిలో చున్నీతో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్ప డ్డాడు. ఈ సంఘటన సైదాబాద్ పోలీ స్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... జనగాం జిల్లా లింగాల ఘనపురం మండలం లోని కుందారం గ్రామానికి చెందిన ఓరుగంటి మల్లేశ్ చిన్నకుమారుడు ఓరుగంటి సింహాద్రి(22) వినయ్‌న గర్ కాలనీలోని అభినయ్ మదర్ అండ్ చైల్డ్ హాస్పిటల్‌లో ల్యాబ్ టెక్నీషి యన్‌గా పనిచేస్తున్నాడు. ల్యాబ్‌కు సమీపంలోనే ఓ ఇంట్లో అద్దెకు ఉంటు న్నాడు. శుక్రవారం సాయంత్రం కుమారుడికి తండ్రి మల్లేశ్ అనేకసార్లు ఫోన్ చేయగా లిఫ్ట్ చేయకపోవడంతో మళ్లీ రాత్రి ఫోన్ చేయగా స్విచ్ఛాఫ్ వచ్చింది. దీంతో అనుమానం వచ్చిన తండ్రి తన కుమారుడు ఫోన్ ఎత్తడం లేదని, రూమ్ దగ్గరికి వెళ్లి చూడమని ల్యాబ్‌లోని సింహాద్రి స్నేహితులకు, బంధువుకు చెప్పాడు. శనివారం ఉద యం వారంతా వచ్చి చూడగా సిం హాద్రి గది గడియపెట్టుకొని చున్నీతో ఫ్యాన్ హుక్కుకు ఉరివేసుకొని కన్పిం చాడు. ఈ విషయమై సైదాబాద్ పోలీ సులకు ఫిర్యాదు చేయగా పోలీసులు సంఘటనాస్థలానికి చేరుకొని మృతదే హాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఉస్మా నియా దవాఖానకు తరలించారు. మృ తుడి తండ్రి మల్లేశ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరు పుతున్నారు. అతడి ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉన్నది.

చికిత్సపొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి

సైదాబాద్, డిసెంబర్ 28 : కొనఊ పిరితో కొట్టుమిట్టాడుతున్న 50 ఏండ్ల గుర్తు తెలియని వ్యక్తిని చికిత్స నిమిత్తం ఉస్మానియా దవాఖానలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు. ఈ సంఘటన ఐఎస్ సదన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాదన్నపేట రామచంద్రనగర్‌లో గురువారం గుర్తు తెలియని వ్యక్తి (50) పుట్‌పా త్‌పై పడి ఉన్నట్లు స్థానికులు పోలీసు లకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకొన్న పోలీసులు కొన ఊపిరితో ఉన్న ఆ వ్యక్తిని 108లో ఉస్మానియా దవాఖానకు తరలించా రు. చికిత్స పొందుతూ శుక్రవారం అతడు మరణించాడని, మృతుడు బిక్షాటకుడిగా భావిస్తున్నామని పోలీ సులు పేర్కొన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు.

'అవయవదానంపై అపోహలు వద్దు'

అవయవ దానానికి ముందుకొచ్చిన రాఘవరెడ్డిని సన్మానిస్తున్న సదాశయ ఫౌండేషన్ సభ్యులు

మన్సూరాబాద్, డిసెంబర్ 28: లక్షలాది మంది అంధులకు చూపును ప్రసాదించడా నికి, అవయవలేమి బాధితులకు పునర్జన్మని వ్వడానికి ప్రజలు ముందుకు రావాలని సదా శయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షుడు టి. శ్రవ ణ్‌కుమార్, జీవన్‌దాన్ సంస్థ ఆర్గాన్ ట్రాన్స్ ప్లాంట్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్. భానుచంద్ర కోరారు. మన్సూరాబాద్ డివిజన్ సహారాఎస్టే ట్స్‌కాలనీలోని సీనియర్ సిటిజన్స్ భవనంలో శనివారం సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నేత్ర, అవయవ, శరీర దానాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అవయవాల దానంపై అపోహలు చెందవద్దన్నా రు. బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తుల అవయ వాలను దానం చేసేం దుకు అనేక కుటుంబా లు ముందుకు వస్తున్నా యన్నారు. అనంతరం అవయవ దానానికి ముందుకు వచ్చిన విశ్రాంత కోర్టు ఉద్యోగి రాఘవరెడ్డిని ఫౌండేషన్ సభ్యులు ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. అదేవిధంగా బ్రెయిన్‌డెడ్ అయిన వ్యక్తి అవయవాలను దానం చేసిన కుటుంబసభ్యులను సన్మానించారు. కార్యక్ర మంలో వాసన్ ఐ బ్యాంకు మేనేజర్ ఏ. అర వింద్‌కుమార్, సహారాస్టేట్స్‌కాలనీ మెయింటె నెన్స్ కమిటీ అధ్యక్షుడు సయ్యద్ జానీ, ప్రధా నకార్యదర్శి సుదర్శన్‌రెడ్డి, సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షుడు జ్ఞానేశ్వర్, విశ్వ నాథం, ప్రకాశ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

ఫామ్‌హౌస్‌పై పోలీసుల దాడి

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 28: పోలీ సుల అనుమతి లేకుండా ఫాం హౌజ్‌ను అద్దెకు ఇచ్చి మద్యం తాగేందుకు ప్రోత్స హించిన ఫాంహౌజ్ యజమానితో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేసిన సంఘ టన ఘట్‌కేసర్ పోలీసు స్టేషన్ పరిధిలో శని వారం సాయంత్రం జరిగింది. ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పి.పరశురాం తెలిపిన వివరాల ప్రకారం.. పోలీస్‌స్టేషన్ పరిధి ఎదులాబాద్ శివారు కొత్తగూడెం గ్రామ సమీపంలోని భవానీ ఫాంహౌజ్‌లో శనివారం పూర్వవి ద్యార్థుల సమ్మేళనం జరిగింది. ఫాంహౌ జ్‌లో జరిగిన కార్యక్రమం అనంతరం యువకులు మద్యం తాగుతున్నట్లు వచ్చిన సమాచారంతో పోలీసులు దాడి చేసి 24 బీరుబాటళ్లు, సౌండ్ సిస్టంను స్వాధీనం చేసుకున్నారు. విద్యార్థులకు మద్యం తాగేం దుకు ఫాంహౌజ్ యజమాన్యం ప్రోత్స హించినందున యజమాని మహేష్‌సింగ్, మేనేజర్ శ్రీశైలం, ఆర్గనైజర్ వికాశ్‌లపై కేసు నమోదు చేశారు. పోలీసుల అనుమతి లేకుండా మద్యం తాగడానికి ప్రోత్సహిస్తే కఠిన చర్యలు తప్పవని సీఐ పరశురాం హెచ్చరించారు. కేసు నమోదు దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

ఎదులాబాద్‌లో ఘనంగా ధనుర్మాస ఉత్సవాలు

శ్రీరంగనాయక స్వామి ఆలయంలో ధనుర్మాస పూజలో పాల్గొన్న భక్తులు

ఘట్‌కేసర్ రూరల్, డిసెంబర్ 28: శ్రీగోదా సమేత రంగనాయక స్వామికి అత్యంత ప్రీతికరమైన ధనుర్మాస ఉత్సవాలు ఎదులాబాద్‌లోని శ్రీరంగనాయక స్వామి ఆలయంలో ఘనంగా జరుగుతున్నాయి. ఎదులాబాద్ గ్రామంతో పాటు మర్రిపల్లి గూడ, ఎన్ఎఫ్‌సీనగర్, ఘట్‌కేసర్‌ల నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలి వచ్చారు. ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా మహిళలు అమ్మవారికి, స్వామి వారికి ఒడి బియ్యం పోసి ప్రత్యేక పూజలు జరిపారు.ఈ కార్యక్ర మంలో వంశపారంపర్య ఆలయ ధర్మకర్త లతోపాటు నాయకులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కుష్ఠు రోగులకు మానవత్వంతో చేయూతనిద్దాం..

జవహర్‌నగర్, డిసెంబర్ 28: కుష్ఠురోగు లకు మానవత్వంతో చేయూతనిద్దామని గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ అధ్యక్షుడు జాకోబ్ అన్నారు. జవహర్‌నగర్ కార్పొరేషన్ మదర్ థెరిస్సాకాలనీలో గ్రేస్ సర్వీస్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంతో కుష్ఠురోగులకు శనివారం నిత్యా వసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా జాకోబ్ మాట్లాడుతూ సమాజంతో ప్రతి ఒక్కరూ పేదలకు తమవంతు సహా యం చేయాలని కోరారు. అనంతరం కుష్ఠు రోగులు, వృద్ధులు, వితంతువులు 100 మం దికి నిత్యావసర సరుకులు, దుస్తులు అంద జేశారు. ఎస్ఎల్‌ఏపీ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు రమేశ్, 'గ్రేస్' సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహిస్తున్న పుస్తక మహోత్సవం 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్–2024ను శనివారం సందర్శించిన హయత్‌నగర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు – హయత్‌నగర్

వాయిదాపడిన ఎంఫార్మసీ పరీక్షా తేదీలు ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, డిసెం బర్ 28: ఓయూ పరిధిలో వాయిదా పడిన ఎంఫార్మసీ పరీక్ష తేదీని ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్ మృతి చెందిన నేప థ్యంలో ఈనెల 27న రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో ఆ రోజు జరగా ల్సిన అన్ని పరీక్షలను అధికారులు వాయిదా వేశారు. ఈ పరీక్షను తిరిగి ఈనెల 31వ తేదీన నిర్వహించను న్నట్లు ప్రకటించారు. పరీక్ష సమయం, పరీక్ష కేంద్రాల్లో ఎటువంటి మార్పు ఉండబోదని స్పష్టం చేశారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.in లో చూసుకోవచ్చని సూచించారు.

దుకాణాలు తనిఖీ

ఘట్‌కేసర్,డిసెంబర్28: పోచారం మున్సిపాలిటీ పరిధిలోని పలు దుకా ణాలను పోలీసులు శనివారం తనిఖీ చేశారు. సీఐ రాజు వర్మ ఆధ్వర్యంలో ఎస్ఐలు, సిబ్బంది పోలీస్‌స్టేషన్ పరిధి లోని పాన్‌షాపులు, చిన్న డబ్బా, కిరాణా దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీసు ఉన్నతాధికా రులు ఆదేశానుసారం నూతన సంవ త్సరం వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగ కుండా ముందస్తు జాగ్రత్తగా ఈ తని ఖీలు నిర్వహిస్తున్నట్లు సీఐ తెలిపారు.

ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి

శామీర్‌పేట, డిసెంబర్ 28: పారి శుధ్య కార్మికులు మున్సిపాలిటీలోని వార్డులు, కాలనీలను శుభ్రంగా ఉంచి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దాలి ఎంపీ ఈటల రాజేందర్ సూచించారు. తూంకుంట మున్సిపాలిటీలోని 80 మంది మున్సిపల్ పారిశుధ్య కార్మికు లకు శనివారం ఎంపీపీల ఫోరం వ్యవ స్థాపక అధ్యక్షుడు చంద్రశేఖర్‌యాద వ్‌తో కలిసి దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాజు యాదవ్, పాండు, నాయకులు పరమే శ్‌యాదవ్, మహేశ్‌యాదవ్, ప్రద్యు మ్నయాదవ్, తిరుపతి, మానిక్యరెడ్డి, విక్రమ్‌రెడ్డి, నర్సింహ్మారెడ్డి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.